# ఈ దేశంలో ఇది తప్పుదా?



* రచన: శ్రీ యన్నంరెడ్డి వెంకటరెడ్డి. *

"అన్నయ్యా! మొన్నీ మధ్య అప్లై చేసిందానికి ఇంటర్వ్యూ డేటివ్వాళే!" గుర్తు చేసింది.

"ఐతే మాత్రం, చేసేదేముందమ్మా" నిరాశగా అన్నాడు భారతి అన్న రవీంద్ర.

"అలా ఎందుకంటున్నాడో నాకు తెలుసు. మన దురదృష్టం కొద్దీ అవి రావటంలేదు ఏది ఏమైనా మన ప్రయత్నలో లోపం ఉండకూడదుగా. అందుకే..."

"చెల్లాయ్, ఉద్యోగాలు అంత తేలిగ్గా వస్తాయనుకోకు, మనం చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసాము కానీ, డబ్బు ప్రయత్నం మాత్రం చేయలేదు. అందుకే ఉద్యోగంరాలేదు. ఇందాక దురదృష్టం కొద్దీ ఈఉద్యోగం రాలేదన్నావ్, కానీ డబ్బు లేకపోవడ మేనమ్మా మనకి వున్న దురదృష్టం! ఉద్యోగం రావడం నమ్మకం లేకపోయినా, విధిగా ఇంటర్వ్యూలకి వేళ్ళేది అందుకే నమ్మా!"

"ఈసారి తప్పకుండా వస్తుందన్నయ్యా"

తాత్కాలిక ఉపశమనం కోసం ఆమాట అన్నదని తెలియక పోలేదు రవీంద్రుకు!

"ఆ ఆశతోనే కదా వెళ్ళేది" బట్టలేసుకుని, సర్టిఫికేట్లతో బయల్దేరేడు ఇంటర్వ్యూకు!

ఇంటర్వ్యూ పడిగాపులు కాచింతర్వాత కాని, పేరు పిలవలేదు_"రవీంద్రా" అని. రవీంద్ర హడావిడిగా లేచి వెళ్ళేడు.

ఎంత హడావిడిగా వెళ్ళేడో, అంత అత్రంగా తిరిగొచ్చేడు రవీంద్ర. ఇంటర్వ్యూకి వెళ్ళే ముందు ఎంత ఆశతో ఎన్నిదేవుళ్ళకు చేతులెత్తి మొక్కుకున్నాడో_ అవి ఆ భగవంతునికి తగలక పోవు! అతని ఆశలు అడియాసలయ్యాయి.

ఒక్కగా నొక్క చెల్లెల్ని చదివించలేక. స్కూల్ ఫైనల్ లోనే ఆపు చేయంచేడు. ప్రాణ ప్రదంగా పెంచుతున్న చెల్లెలు ఎప్పుడూ ఏదీ నోరు విడిచి అడిగేది కాదు. ఆమె అవసరాలు తీరుస్తున్నానన్న తృప్తి తనకే లేదు. తను ఊళ్ళ వెంట ఉద్యోగాన్వేషణలో తిరిగి చెల్లాయి ఎదురొచ్చి_ఉద్యోగ విషయము ఏమైందంటూ, ఆతృతగా అడుగుతుంటే మనసు చివుక్కు మంటుండేది ఛ...ఛ...వెధవ బ్రతుకు! ఈ బ్రతుకు బ్రతికే కన్నా చావడం మేలు...అమ్మో... చెల్లాయి దిక్కులేనిదవుతుంది...ఒంటరి ఆడదాన్ని ఈ సమాజం ఎలా గౌరవించి, సత్కరిస్తుందో తను ప్రత్యక్షంగా చూచిన రోజులున్నాయి. అందుకే, చెల్లాయి ఒంటరి కాకూడదు'_ రవీంద్ర ఆలోచనలు యిలా సాగుతున్నాయి!

చటుక్కున ఓ ఆలోచన స్ఫురించింది. తన చెల్లికి పెళ్ళి చేస్తే... బాగుంటుంది. ఆ ప్రయత్న_మేదో యిప్పుడే చేస్తే మరీ బావుంటుంది.

♦ ♦ ♦

అడుగులు భూషణం రూమ్ వైపుకు పడుతున్నాయి. తను ఏం చెప్పదల్చుకున్నాడో మెదడులోపలనే రిహార్సల్స్ చేసుకో సాగేడు. భూషణం ఎదురొస్తున్నాడు. తన ప్రయత్నం ఫలించడానికి శుభ సూచన!

"ఏరా, యిలా బయల్దేరావ్" రవీంద్రను అడిగేడు భూషణం!

"ఏం లేదురా, ఓ ముఖ్య విషయం మాట్లాడాలి"

"ఎం లేదంటూనే, ముఖ్య విషయ మంటావేరా"

"భూషణం. నే జెప్పేది నీవు అర్థం చేసుకో గలవన్న

TRADE MARK
PANJU TEX
సాటిలేని
పంజుటెక్స్
పెటెక్స్ హీరో
హాంక్‌కాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుప్పూరు-638602.

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.

నమ్మకంలో, నా పరిస్థితి చెప్పాలనిపిస్తోంది"

"ఇదేం కథరా బాబు! ఉపోద్ఘాతంలో యిలా మొదలెట్టావ్?"

"ఒరే, ఇదినీకు కథగా అనిపిస్తోందా? అవును, ఇది కథే! మా కుటుంబ బవిష్యత్ కథ" సీరియస్‌గా అన్నాడు రవీంద్ర,

భూషణంకి ఆశ్చర్యం వేసింది రవీంద్ర వాలకం!

"రవీ! అసలేమైంది చెప్పరా" మునుపటి ప్రేమను, ఆప్యాయతను రంగరిస్తూ అన్నాడు.

ఆమాటలకు శాంతించింది రవీంద్ర మనసు.

"అపార్థం చేసుకోనని మాటిస్తే చెప్తా"

"ఒరే నీకూ, నాకూ ఆ బేధాలు, తేడాలు ఏమిట్రా. అందులో అపార్థం చేసుకునేంత ఇది ఏముందాని! ఊఁ అదేమిటో త్వరగా చెప్పు మరి!"

రవీంద్రకు ఎలా చెప్పాలో అర్థం కాలేదు. ఎలా చెప్పాలో ముందే రిహార్సల్స్ సేసుకున్నా ఏమిటో ఏమీ చెప్పలేని పిరికితనం లాంటి ఒక విధమైన భయం.

"చెప్పవేం" అన్న మాటకి గాని ఆలోచనల్లోంచి తేరుకోలేదు.

చెప్పేడు. "ఆఁ...!" అన్నాడు భూషణం.

"ఏం నీకు యిష్టం లేదా?"

"రవీ, ఇంతవరకూ నాలో కలిసి మెలిసి తిరిగి_ అంతరాల్లోని భావాలు ఒకరికొకరం చెప్పుకున్నామే... ఇంతా చేసి నామనసు అర్థం చేసుకోలేక పోయేవా? నాకు చెల్లెలు లేని లోటు నీ చెల్లెలు తీరుస్తుందని... కాదు, తీర్చిందని సంతోషించేను."

"భూషణం నీదింత మంచి మనసని తెలిసీ కూడా నిన్ను బాధ పెట్టేను. నన్ను క్షమించరా! నా చెల్లెలి మీదన్న ప్రేమా బాధ్యత కొద్దీ నిన్నీ విషయం నా మనసు అడిగించింది. సారీరా"

ఇద్దరి కళ్ళూ చెమ్మ చెల్లాయి, దుఃఖ భారంతో హృదయాలు ద్రవించాయి.

"చెల్లాయి పెళ్ళి చేయాలంటే నేనూ కలసి ప్రయత్నించే వాణ్ణిగా సరయిన సంబంధం నాకు తెలిసింది ఒకటుంది. ఏమంటావ్"

"ఏమిట్రా నీవనేది"

"మన చెల్లిలికి పెళ్ళి సంబంధం...అర్థం కాలేదా?"

"ఎవరితో"

"చెప్తా, ఖంగారెందుకు? మొన్న భాస్కరన్న తనితో మీ యింటికి వొచ్చాను గుర్తుందా? వాడూ చెల్లాయి ఒకరి కొకరు యిష్టపడ్డారట. మొన్న మాటల సందడిలో ఈ విషయం దొర్లింది. వాడు ఒప్పుకున్నాడు. అంతా కనుక్కున్నాను. ఎప్పుడు చేద్దాం"

"ఈ వారం పది రోజుల్లో ఎప్పుడు ముహూర్తం ఉంటే అప్పుడే"

"ఏమిట్రా అంత తొందర" అనగానే_"తొందర కాదురా, అది నా బాధ్యత" అన్నాడు రవీంద్ర!

భారతికీ, భాస్కర్‌కీ రిజిస్ట్రాఫీసులో వివాహం జరిగి పోయింది.

♦ ♦ ♦

"చెల్లాయ్, ఇంటర్వ్యూకి కెళుతున్నా నమ్మా"

"మంచిదన్నయ్యా! ఈ సారైనా వస్తుందో రాదో"

"ఏమోనమ్మా, ఆ నమ్మకంలో వెళ్ళడం లేదు. తప్పదు కనుక వెళ్తున్నాను. డబ్బులేకుండా యిలాంటి ప్రదేశాలకు వెళ్ళగూడదమ్మా! పళ్ళు, కొబ్బరికాయ లేకుండా గుడికి వెళ్ళినా ఫరవాలేదు, కానీ_యిలాంటి పరమ పవిత్రమైన చోట్లకి వెళ్ళేటందుకు అర్హత లేదంటారు. ఇది నేను ఇన్నేళ్ళుగా ఇంటర్వ్యూల కెళ్ళి గ్రహించిన నగ్న సత్యమమ్మా!"

"ఎందుకన్నయ్యా, అంత బాధ పడతావు"

"పోతున్నానమ్మా"

"వెళ్ళొస్తా నని అనుఅన్నయ్యా"

"ఏదైనా ఒకటే నమ్మా! పోతు... మర్చేను... వెళ్ళొస్తానమ్మా..." అంటూ భారతి ముఖంలోకి చూసి, బయటికి నడిచేడు రవీంద్ర.

బాధగా, జాలిగా చూస్తోంది–భారతి.

♦ ♦ ♦

"డాక్టర్, నన్నిలా చావనివ్వండి! నేను బ్రతక్కూడదు ఈ కాలంలో ఉద్యోగం లేనివాడి బ్రతుకు ఎంత దుర్భరంగా వుంటుందో, ఎన్ని నరకాలనుభవిస్తాడో, అంతా అనుభవించిన వాణ్ణి డాక్టర్! నన్ను బ్రతికించ ప్రయత్నించ కండి! ఐ వాంట్ టు డై..." మెలికలు తిరిగిపోతూ రవీంద్ర అన్నాడు.

"మిస్టర్ ఉద్యోగం దొరక్క పోయినంత మాత్రాన చచ్చిపోదా మనుకుంటున్నారా? నో...మిమ్మల్ని చావనివ్వను..." రక్షించాలని విశ్వ ప్రయత్నం చేయసాగేడు డాక్టర్.

"డాక్టర్! మీ రెవరు నన్ను చావనివ్వక పోవడానికి" గొంతు జీరబోయింది.

"డాక్టర్ని"

"హుఁ! డాక్టర్...ఉద్యోగం లేక ఈ దేశంలో ఎంత మంది ఆత్మహత్యలు చేసుకోవడం లేదండీ! మొన్న పేపర్లో జూడ్లేదా? మాతృదేశానికి సేవ చేద్దామన్న విశాల హృదయంతో ఈ దేశానికి వచ్చిన సైంటిస్టును తన్ని తరమకపోయినా ఈ దేశంలో ఉద్యోగం లేదు పొమ్మన్నారు పేరు చెప్పమన్నారా? ఎందుకు లెండి. ఎంత మంది ఇజనీర్లు ఉద్యోగాల్లేక చావడం లేదు. నేనెందుకు చావ గూడదు? నేనూ చస్తాను!'!

"మిస్టర్ రవీంద్రగారు! మీ రేదో ఆవేశంతో అంటున్నా రే తప్ప పరిస్థితుల్ని అర్థం చేసుకోవడం లేదు"

"పరిస్థితులు...వాటిని నేనర్థం చేసుకోడం లేదు... ఎంత బాగుంది మాట...వాటి నర్థం చేసుకోబట్టే, నా లాంటి వాళ్ళు ఈ పరిస్థితికి దిగజారవలసి వచ్చింది"

"మిస్టర్ రవీంద్ర! మీకు ఉద్యోగం మినహాయిస్తే బ్రతుకు తెరువు మార్గం లేదంటారా! ఐమీన్ చెడుగా భావించకండి"

"కాదని అనను. కానీ–ఇంత చదువు చదివెందుకు?"

"అక్కడే పొరబడుతున్నారు. చదివిన చదువుతో లోకాన్ని అర్థం చేసుకోండి. సాటి మనిషికి మీరు చేయగలిగే దేమిటో గుర్తెరుగండి! నీదేశం నీకేం చేసిం

# పెద్దలమాట

★

* సేకరణ: శ్రీ రాయప్రోలు వామనమూర్తి. *

అపాయాన్ని గుడ్డిగా నివృత్తి చేసుకోవడం సాహసం అనిపించుకోదు. దానిని ముందుగా గుర్తించి, జయించటంలోనే సాహసం యిమిడి ఉంది.

—రిష్టర్.

తెలియని విషయాలు తెలిసినంత మాత్రాన 'విద్య' అనిపించుకోదు. నడతను సరిదిద్ద గలిగినప్పుడే అది 'విద్య'.

—జాన్ రస్కిన్.

ఇతరులను మోసగించడంలో గల పెద్ద ప్రమాద మేమిటంటే, ఇది అలవాటైపోయి, చివరికి తమనితాము మోగించుకుంటారు.

—ఎలినా రామ్యాస్.

సేవా భావంలోనే, సేవా తత్పరతలోనే ప్రజాహితమూ దేశక్షేమమూ ఉన్నాయి.

—గోపాల కృష్ణగోఖలే.

విశ్వాసమనేది ఎండకి, చలికి ముడుచుకుపోయే సుకుమార పుష్పం కాదు. హిమాలయాలవలె అచంచలమైనది. మతాలన్నీ ఒక పరిధి నుంచి కేంద్రం చేరుకొనే వ్యాసార్థాలు. అన్ని మతాలదీ ఒకే లక్ష్యమైనప్పుడు, మార్గం ఏదయితేనేమి.

—మహాత్ముడు.

అధ్యాపక వృత్తిని స్వీకరించే వారి లక్ష్యం తమ అభిప్రాయాలను, అభిరుచులను బోధించడం కాక, విద్యార్థుల మనోమందిరాలలో విజ్ఞాన జ్యోతిని వెలిగించడం కావాలి.

—రాబర్ట్‌సన్.




దని కాదు. నా దేశానికి నేనేం చేశానని ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి"

"డాక్టర్! నాకో సామెత గుర్తొస్తుంది మీ మాటలు వింటుంటే..."

డాక్టరుగారు మాట్లాడక పోయేసరికి ఆ ప్రస్తావన అంతటిలో ఆగిపోయింది.

♦ ♦ ♦

రోజులు గడుస్తున్నాయి.

భాస్కర్ ద్వారా రవీంద్ర విషయం భారతికి తెలిసింది, చాలా బాధ పడింది, జబ్బుచేసి, మనిషి సగమయింది.

రవీంద్రను బలవంతం మీద ఇంటికి తీసుకు వచ్చేడు భాస్కర్.

చెల్లెలి స్థితికి రవీంద్ర బాధపడ్డాడు.

ఇంకెప్పుడూ చావు ప్రయత్నం చేయనని భారతి చేతిలో చేయివేసి చెప్పాడు రవీంద్ర.

రోజులు ఏవిశేషాలు లేకుండానే గడుస్తున్నాయ్.

ఇంటర్వ్యూకి కాల్ వచ్చింది.

కుంపటి ముందేసుకు కూర్చున్న భారతికి వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళేడు.

ఇంటర్వ్యూలో సెలక్టయాడు. ఉద్యోగం దొరికింది. క్రితం క్షణం వరకు రవీంద్ర నిరుద్యోగి కానీ, ఇప్పుడు తను ఉద్యోగి ఆ ఉద్యోగం ఏవరేజ్ ది కాదు. తన చదువుకు తగ్గ ఉద్యోగం. రేపు జాయిను కావాలట.

ఆర్డర్స్ కాయితాలు చేత బట్టుకుని ఆనందోత్సాహంతో అడుగులు వేస్తోన్నాడు.

ఇన్నాళ్ళ కలలు ఫలించబోతున్నాయి. ఇక భారతి అలా వుండడానికి వీల్లేదు. హుషారుగా, సంతోషంగా, నవ్వుతూ, తూలుతూ వుండాలి. అమ్మా, నాన్నలు వుంటే యిపుడెంత సంతోషించేవారో...! తమ వంశోద్ధారకుడు ఈ రోజు ఓ ప్రయోజకుడై తన చెల్లెలికి ఏలోటూ లేకుండా చూస్తున్నాడని...

"అమ్మా...!" కళ్ళు బైర్లు కమ్మాయి. అంతా చీకటి... శ్వాస అందడం లేదు...

ఉద్యోగపు కాయితాలు ఎఱ్ఱరంగు పులుముకున్నాయి.

ఉద్యోగ విషయమై ఆలోచిస్తూ కుంపటి ముందు కూర్చున్న భారతి, అలా ఎంత సేపుందో ఏమో, నిప్పుల మీద బూడిద పొరలేర్పడి బుగ్గయి పోయింది, కుంపటి ఆరిపోయింది!

♦ ♦ ♦

అప్పుడు__

ఉద్యోగం కోసం తిరిగి తిరిగి, వెతికి వేసారి, జవసత్వాలుడిగేలా, ఎండనక, వాననక, ఆఫీసులు వెంట ఆఫీసర్ల వెంట తిరిగేడు! కానీ! కానీ-ప్రయత్నం ఫలించలేదు. గత్యంతరం లేక చచ్చిపోదామనుకున్నాడు. చచ్చేలోపల డాక్టరు చేతిలో రక్షింప బడ్డాడు!

ఇప్పుడు__

దేనికై అహర్నిశలూ కలలుగని, కోరికలు పెంచుకొని చెల్లెలి భవిష్యత్తు నూహించుకుని, బంగారు కలలు కన్నాడో-ఆ కలలు నిజమయ్యే రోజు రానే వచ్చింది. ప్రయత్నం ఫలించింది. బ్రతుకు మీద ఆశ చివురించింది! కానీ - బ్రతకలేక పోయేడు!

ఫ్చ్......ఫ్చ్......ఫ్చ్

